నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం మార్చి 25, 2024 www.navatelangana.com

మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జాలకంటి జీవన్ రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

హోలీ పండుగ సందర్భంగా మండల ప్రజలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జాలకంటి జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలన్నారు.ప్రజలు అందరి జీవితాలు సప్తవర్ణాలతో నిండి శోభిల్లాలని ఆకాంక్షించారు.ఇంద్ర ధనుస్సులోని రంగులు ఇంటింటా వసంతంగా కురిసే ఆనందాల పండుగ హోలీ సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

- ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్



నవతెలంగాణ-చివ్వెంల

హోలీ పండుగ సందర్భంగా మండల ప్రజలకు ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలన్నారు. ప్రజలు అందరి జీవితాలు సప్తవర్ణాలతో నిండి శోభిల్లాలని ఆకాంక్షించారు. ఇంద్ర ధనస్సులోని రంగులు ఇంటింటా వసంతంగా కురిసే ఆనందాల పండుగ హోలీ సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ(ఎం)ను ఆదరించండి.. జహంగీర్‌ను గెలిపించండి..

- ఎన్నికల హామీల అమలులో బీజేపీ ప్రభుత్వం విఫలం
- దేశంలో మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బీజేపీ
- పేదలకు అండగా ఎర్రజెండా
- భువనగిరి గడ్డపై ఎర్రజెండా ఎగరవేసేందుకు అందరూ ఏకం కావాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం)ను ఆదరించి ప్రశ్నించే ప్రజల గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డిసుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సీనియర్ నాయకులు నారగోని నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా దేశంలో మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తూ దళితులపై దాడులు నిర్వహించడం దారుణమని మండిపడ్డారు. హిందూ ముస్లిముల మధ్య తగాదాలు పెడుతూ రాముడు పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మికులకు, రైతులకు రక్షణ లేకుండా హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు వంతపాడే విధంగా చట్టాలను తెచ్చి పేద ప్రజల నడ్డి విరిస్తుందన్నారు.అటువంటి బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఎన్నికల హామీలు ఇవ్వడం తప్ప గెలిచిన తర్వాత పెండింగ్‌లో ఉన్న నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ పనులు నిధులు లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు.పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎర్రజెండా అండగా ఉండి వారిపక్షాన పోరాడుతుందన్నారు.భువనగిరి గడ్డపై సీపీఐ(ఎం) జెండా ఎగురవేసేందుకు పేదలు,రైతులు, కార్మికులు, కర్షకులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నిక ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకులకు... ప్రజల్ని మోసం చేసేందుకు డబ్బుల సంచులతో వచ్చే నాయకులకు మధ్య జరిగే యుద్ధమన్నారు.ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, బొందు అంజయ్య,ఐ యాదయ్య,జి.యాదయ్య, పి.మధు, కె.మారయ్య, బి.సుందరయ్య , పి.కృష్ణయ్య,కె.ఆంజనేయులు, కె.లింగస్వామి, ఎస్.యల్లయ్య పాల్గొన్నారు.



రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

మండల కేంద్రానికి చెందిన పూరె రాములు (రాష్ట్రపతి) మృతి బాధాకరమని బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల శంకర్,ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తోపుడుపండ్ల బండిని ఢీ కొట్టిన కారు

- వృద్ధురాలు మృతి




నవతెలంగాణ-దేవరకొండ

తోపుడు పండ్ల బండిని కారు ఢీకొట్టి ఓ వృద్ధురాలు మృతి చెంది, మరో ఇద్దరు మహిళలకు గాయాలైన ఘటన దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు టీటీడీ కళ్యాణ మండపం ముందు ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి మండలం గాజునగర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతచెట్టు తండాకు చెందిన నేనావత్ శారద డిండి రోడ్డులో టిటిడి కళ్యాణ మండపం వద్ద తోపుడు బండిపై పండ్లు అమ్ముకొని జీవనం కొనసాగిస్తుంది. ఆదివారం డిండి మండలం దాసరి నెమలిపూర్ తండాకు చెందిన రమావత్ నీరి, రామావత్ లక్ష్మి చందంపేట మండలం గన్నేరులపల్లిలో బంధువుల వివాహ శుభకార్యానికి వెళ్లేందుకు దేవరకొండకు వచ్చారు. గన్నేరులపల్లి గ్రామానికి వెళ్లేందుకు బస్సు కోసం నిలబడి టిటిపి కళ్యాణ మండపం ముందు తోపుడుబండ్లపై పండ్లు కొనుగోలు చేశారు. హైదరాబాదు మైదిపట్నం చెందిన ఐదుగురు యువకులు టీఎస్ 09 ఈఈ 5451 నెంబర్ గల కారులో నేరేడు గోమ్ము మండలం వైజాగ్ కాలనీకి వెళు న్నారు. ఈ క్రమంలో దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో అతివేగంగా ప్రయాణిస్తూ తోపుడుపండ్ల బండిని ఢీ కొట్టారు. దీంతో అక్కడే ఉన్న రమావత్ నీరి(68) అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళా లక్ష్మికి, తోపుడు పండ్ల బండి నిర్వాహకురాలు నేనావత్ శారదకు గాయాలయ్యాయి. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతివేగంగా వచ్చిన కారు పండ్ల బండిని ఢీకొని, పల్టీ కొట్టడం, డివైడర్ ఢీకొట్టడంతో కారు డ్రైవర్ జమ్మం జ్యోతి చంద్రకాంత్ స్వల్ప గాయాలయ్యాయి .మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు.


జిల్లా ఉపాధ్యక్షుడిగా సోమశంకర్

నవతెలంగాణ-చండూరు



బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా చండూరు పట్టణ కేంద్రానికి చెందిన సోమశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు వంగూరీ, రాఖీ, ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలో బీజేవైఎం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడికి వంగూరి రాఖీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమనర్సింహ,చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, బీజేపీ జిల్లా నాయకులు కోమటి వీరేశం, బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, రైతు సేవ సహకార సంఘం బోడ ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

మాలల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మాలల సమస్యలను పరిష్కరించాలని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దపల్లి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. మాలల భవనం కోసం హైదరాబాద్ నగరంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించి 20 కోట్ల రూపాయలతో భవనాన్ని నిర్మించాలని, భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థినిలకు పీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం కల్పించాలని, మాల కుల ధ్రువీకరణ పత్రంలో మాల అయ్యవారు అనేది వేరే నెంబర్కు కేటాయి ంచాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను 15శాతం నుండి 20 శాతానికి పెంచాలని, ప్రైవేట్ రంగ సంస్థలలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను కల్పించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పదవులలో జేఏసీ సభ్యులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, కన్వీనర్ నల్లాల కనుక రాజు, వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్ ,తాల్లపల్లి రవి, గుడిమల్లే వినోద్, వైస్ చైర్మన్లు నాను, ఎ.రాజ్ కుమార్ ,కో కన్వీనర్ మ్మద్దెల ప్రభాకర్, యంబే వినోద్ కుమార్, గ్రేటర్ చైర్మన్ ఉత్తం సుమన్, వర్కింగ్ చైర్మన్ సత్యనారయణ, పాలడుగు శ్రీనివాస్ రాజు చెన్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కేటాయింపులో బీసీలకు మోసం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ పార్లమెంట్ టికెట్ కేటాయింపులో మూడు పార్టీలు బీసీలను మోసం చేశాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని పార్టీలు 60 శాతం ఉన్న బీసీలను పక్కన పెట్టి కేవలం కావాలనే ఒకే సామాజిక వర్గానికి కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ (సైదిరెడ్డి), కాంగ్రెస్ (రఘువీరారెడ్డి) మరియు బీఆర్ఎస్ (కంచర్ల కృష్ణారెడ్డి) అగ్రకులాల వారిని నియమించి సామాజిక న్యాయాన్ని తుంగలోతొక్కి బీసీలను అవమానించారని అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ కాదు కుటుంబ పాలన పార్టీ అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నాయని చెప్పారు. బీసీలకు టిక్కెట్ల కేటాయింపులో అన్యాయం చేసే పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతాం అన్నారు.



పేదింటి ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాస-చిట్యాలటౌన్

చిట్యాల మండల ఉరుమడ్ల గ్రామానికి చెందిన సీనియర్ ఆర్టిస్ట్ శ్రీను ఆర్ట్స్ గుంటోజు శ్రీనివాస్ కూతురు వివాహానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి పెండ్లికానుకగా కుటుంబ సభ్యులకు రూ.25 వేల ఆర్థికసాయం ప్రకటించారు.గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడితో కలిసి వారి కుటుంబసభ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జన్నపాల శ్రీను, వెంకన్న, నర్సింహ, బొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన



నవతెలంగాణ-నకిరేకల్

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను గడగడలాడించిన విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ ల 93వ వర్థంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి,పీవైఎల్ అధ్యక్షుడు మామిడి రోజు వెంకన్న మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు చెరకుసైదులు, పిట్టల అనిల్, వీరస్వామి, పీడీఎస్‌యూ నాయకులు రమేష్, అశోక్, సాయి, రాము, నాయక్, నవీన్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీజేపీ కీలక విభాగమైన భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెదమాం భరత్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ ప్రకటించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెదమాం భరత్ బాల్యం నుంచి స్వయంసేవక్‌గా విద్యార్థి దశలో ఏబీవీపీలో మిర్యాలగూడ పట్టణంలో క్రియాశీలకంగా పని చేశారు. బిజెపిలో యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్‌గా, మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా పెదమాం భరత్ మాట్లాడుతూ బిజెపిలో కష్టపడి పని చేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలో నీరు లేక పంటలు ఎండిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పక్కీరు రాజేందర్ రెడ్డి ఆదివారం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం కిసాన్‌మోర్చా అధ్యక్షులు మునగాల అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని పంతంగి, అంకిరెడ్డిగూడెం గ్రామాలలో సాగునీరు లేక ఎండిన వరి పంటలను బీజేపీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. వరి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తక్షణమే ఫసల్ బీమా ప్రవేశపెట్టి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నెం శివకుమార్ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ చౌటుప్పల్ మండల, పట్టణ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఎంపీటీసీ బోయ ఇందిర మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం నాయకులు బిక్షమాచారి, రాజశేఖర్ రెడ్డి, గట్టు మొగులయ్య, కంది లక్ష్మారెడ్డి, దిండు భాస్కర్, వంశీ, రాజు, వెంకటేష్, మహేందర్ రెడ్డి, వెంకటేష్, అంజయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

అన్నెపర్తిలో రెండోరోజూ ఎన్ఎస్ఎస్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీ యూనిట్-4 ఆధ్వర్యంలో ఆదివారం యూనివర్సిటీ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ సేవ పథకం భాగంగా రెండవ రోజు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల,సైన్స్ కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్ సా గర్, చెట్ల సంరక్షణ,సామాజిక సేవ దృపదం, పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్తిరెడ్డి , యూనిట్ ఫోర్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. వీరస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆచూకీ చెప్పగలరు

నవతెలంగాణ-మోతే

మండలపరిధిలోని కూడలి గ్రామానికి చెందిన భోగ వెంకటమ్మ (50) ఈనెల 20వ తారీఖున మామ సత్తయ్యతో పంచాయితీ పెట్టుకుని వెళ్ళిపోయింది.తెలిసినవారు ఆచూకీ చెప్పగలరని భర్త శీను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యాదవేంద్రరెడ్డి పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | మార్చి 25. 2024 | www.navatelangana.com

నేడు శ్రీబాలాజీవెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణమహోత్సవం సోమవారం నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మెన్ ముదుంబై వేణుగోపాలచార్యులు, కార్యదర్శి చలపతిరావు ఆదివారం ఒక ప్రకటనలో పేరొకన్నారు.శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22న మొదలయ్యాయయని,27వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.నేడు శ్రీవారి కల్యాణం రాత్రి 9 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.కల్యాణం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ నివాసి అయిన చెరుకు సుధాకర్ ఇటీవలే అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న ఏపూరి ఫౌండేషన్ చైర్మెన్,బహుజన యుద్ధనౌక డా.ఏపూరి సోమన్న ఆదివారం వెలిశాల గ్రామానికి చేరుకొని బాధితుని కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.అదేవిధంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తాగునీటి కోసం తప్పని తిప్పలు

- పట్టించుకోని అధికారులు
- పర్యవేక్షణకే పరిమితం

నవతెలంగాణ-అర్వపల్లి

వేసవి వచ్చిందంటే పల్లెల్లో తాగునీటికి కోసం తిప్పలు తప్పడం లేదు. వేసవిలో తమకు తాగునీటికి శాపంగా మారిందని జాజిరెడ్డిగూడెం మండలం



అర్వపల్లి గ్రామపంచాయతీ శివారులో గల గోపాలపురం గ్రామ కాలనీవాసులు వాపోతున్నారు.వేసవికాలంలో తాగునీటి సమస్యను తట్టుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో 40 కుటుంబాలకు పైగా ఉన్నాయి.30 ఏండ్ల నుండి గ్రామంలో మంచినీటి సమస్య వేధిస్తూనే ఉంది.ఏ ఒక్కరూ వేసవి తాగునీటి కోసం తమకు శాశ్వత పరిష్కారాన్ని చూపలేదు. ప్రభుత్వ అధికారులు జిల్లా అధికారులకు ముందస్తుగా వేసవి రాకముందే సమావేశాలు నిర్వహించి వేసవి తాపాన్ని తీర్చాలని సూచిస్తారు కానీ అధికారులు మాత్రం పూర్తి అలసత్వంగా వ్యవహరిస్తున్నారు.ఈ అలసత్వమే ప్రజలకు శాపంగా మారుతుంది. కొన్ని సంవత్సరాల నుండి మిషన్ భగీరథ రారా తమకు మంచినీరు అందాయని .. కానీ ఒకరోజు వచ్చి రాకున్నా సర్దుకుపోయామని నేడు అదే మిషన్ భగీరథ పూర్తిగా రావడం లేదు.తాగునీటికి పంపుసెట్లు, బోర్లు కానీ లేవు. బావుల నుండి నీటిని తెచ్చుకోవాల్సిందే.నాలుగురోజుల నుండి నీరు సరఫరా కావడం లేదు. మొదటి రోజున అధికారులు ట్యాంకర్‌ను పంపించారు. రెండవ మిషన్ భగీరథ నీరు రావడంతో నీరును కొంత అందించారు. కాలనీవాసులకు వేసవి తాగునీటి సమస్యను పరిష్కారం వర్గాన్ని మాత్రం చూపలేకపోయారు.తాత్కాలికంగా రెండు రోజులు మాత్రం నీరందించి చేతులు దులుపుకున్నారు.

ఇకనైనా తమకు బోరు వేసి శాశ్వతంగా మంచినీటి ఎద్దడిని నివారించాలని గోపాలపురంవాసులు కోరుతున్నారు.

వాటర్‌ట్యాంక్ ద్వారా నీరందించాం
మండల ప్రత్యేక అధికారి- సందీప్‌కుమార్

కాలనీవాసులకు నీటి సమస్య కోసం వాటర్‌ట్యాంక్‌ను పంపించాం.మిషన్ భగీరథ నీరు రాగానే ముందుగా ఆ కాలనీవాసులకే అందజేశాం.మండలకేంద్రంలో బోర్ల నుండి నీరందేలా చర్యలు చేపడుతున్నాం.



త్వరలో సమస్యను పరిష్కరిస్తాం
పంచాయతీ కార్యదర్శి- శ్రావణి

కాలనీ వాసులకు నీటిని అందజేశాం.వీరికి ప్రత్యేక పైపులైన్ కోసం చర్యలు చేపడుతున్నాం.త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.



ప్రతి ఎండాకాలం మంచినీటితిప్పలు తప్పడం లేదు
దావుల పద్మ

ప్రతి ఎండాకాలం మంచినీటికి తిప్పలు తప్పడం లేదు.ఐదేండ్లుగా మంచినీటి సమస్య లేదు.ఈ ఏడాది మళ్లీ బోర్ల నుండి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది.బోరేసి మంచినీటిని అందించాలి.

మంచినీటికి ఇబ్బందులు పడుతున్నాం
దావుల మల్లమ్మ

మిషన్ భగీరథ ద్వారా నీటి సమస్య తీరింది.అంతకుముందు ఎండాకాలం మంచినీరు లేక ఇబ్బందులు పడ్డాం.తిరిగి మళ్లీ నీళ్ల కోసం బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నాం. మా దగ్గరికి వచ్చిన సార్లకు కూడా చెప్పా.





బేతెస్థ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ

నవతెలంగాణ-చివ్వెంల

మున్సిపాలిటీ పరిధిలోని , 4వ వార్డు, ఖాసీంపేట బేతెస్థ చర్చిలో బిషప్ దుర్గం ప్రభాకర్-కరుణ శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించారు.1000 మంది క్రైస్తవ భక్తులతో భారీగా ఊరేగింపు నిర్వహించారు.అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడారు .అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బేతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ,పాస్టర్ కొమ్ము హోసన్నా, వల్లపట్ల దయానంద్, ఆదిమల్ల బాబు,దైదరవి, దపుకు మల్లయ్య,యడవెల్లి యేసుపాదం, కత్తులసుధాకర్, మామిడి కిరణ్,అబ్రహం, పేతురు, మామిడిజానయ్య, ఉపేందర్, బొంతరాజు, దావీదు, కుంచంవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని జాన్‌పహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు ఏఈ బాణావత్ నర్సింహానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జాన్‌పహాడ్, కల్మెట్‌తండా, చెరువుతండా గ్రామాలకు ఈ అంతరాయం ఉంటుందన్నారు.ఆయా గ్రామాల్లోని విద్యుత్ ఫీడర్‌లైన్‌లకు ఆనుకొని ఉన్న చెట్లకొమ్మలను తొలగించామని తెలిపారు. ప్రజలు అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యనిల్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

గ్రామీణ ప్రాంతంలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలోత్రాగునీరు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతు మైళ్ళ దూరం మంచినీళ్ల కోసం పోతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి విరమణ చేసిన తర్వాత నూతనకాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు బాధ్యతలు



అప్పజెప్పిందన్నారు.గ్రామాలలో ప్రతిరోజు అందుబాటులో ఉంటూ ప్రజల తాగునీటి కష్టాలను పట్టించుకోవాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడుతుందన్నారు.తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలలో అద్దె బోర్ల ద్వారా నీటిని తీసుకొని ప్రజలకు తాగునీరు ఇబ్బంది కాకుండా చూడాల్సిన అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాగునీటి సమస్య ప్రధాన గిరిజనతండాలు, ఎస్సీ కాలనీలో తీవ్రంగా ఉందన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఎస్సారె-స్పీద్వారా నీటిని విడుదల చేసి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జలాశయాలలో నీరు ఎండిపోవడం మూలంగా భూగర్భజలాలు అడుగంటి తాగునీటి సమస్య జటిలంగా మారిందన్నారు.అనేక గ్రామాలలో కాలిపోయిన మోటార్లను త్వరితగతిన అధికారులు రిపేర్ చేయకపోవడంతో అనేక గ్రామాలలో తాగునీటికి కష్టాలు ఏర్పడ్డాయన్నారు.వెంటనే కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాగునీటి ఎద్దడి నివారణా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



యువత స్వయంఉపాధితో ముందుకు సాగాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయంఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఆదివారం స్థానిక నిర్మల హాస్పటల్ రోడ్‌లో జగన్ డిజిటల్ స్టూడియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఫొటోగ్రఫీ రంగంలో మంచి ఆకర్షణీయమైన ఫొటోలు తీయాలని సూచించారు.మంచి నాణ్యతతో ఆల్బమ్స్ వీడియోస్ అందజేసి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు.ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించాలని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ఫొటోగ్రఫీ రంగంలో ముందుకుపోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయంఉపాధి రంగంలో ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు, స్టూడియో నిర్వాహకులు జగన్, మిక్సింగ్ పాషా, జానీ, సురేష్, వేణు, సంజీవ, రవి, శివ, పట్టణ ఫొటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

గ్రీన్ ఒలంపియాడ్ లో తేజ విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రీన్ ఒలంపియాడ్‌లో పట్టణపరిధిలోని కొమరిబండ గ్రామశివారులోని తేజవిద్యాలయ విద్యార్థులు ఉత్తమప్రతిభ చాటారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పట్లఅవగాహన కల్పించడం కోసం ప్రతిసంవత్సరం గ్రీన్ ఒలంపియాడ్ పోటీలను నిర్వహిస్తారన్నారు.గతేడాది నవంబర్ 2న నిర్వహించిన గ్రీన్ ఒలింపియాడ్ పోటీల సంబంధించిన ఫలితాలను టెరి వారు ఆదివారం ప్రకటించారన్నారు.కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు (15) మంది 100 లోపు ర్యాంకులు సాధించా రన్నారు.లెవల్ -1 పరీక్షలో 5వ తరగతి విద్యార్థిని ఓరుగంటి లక్ష్మీ దీపిక ప్రథమ ర్యాంకు సాధించారన్నారు.రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ సరాసరిలో తెలంగాణ రాష్ట్రం నుంచి తేజ విద్యాలయ ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.మంచిప్రతిభ చూపిన విద్యార్థులు 5వ తరగతి విద్యార్థిని నిరంజన,వీక్షసహస్ర, 6వ తరగతి హసిని, 7వ తరగతి విద్యార్థులు నితీశ్‌రాజ్, యూఫ్రెన్, శ్రేష్ఠ, భవజ్ఞ, శ్రీమన, రేఖశ్రీ 8వ తరగతి ఆశ్రిత, జశ్వంత్ 9వ తరగతి వరలక్ష్మి, జీవన్ ఉత్తమమార్కులతో సాధించి 100లోపు ర్యాంకులు సాధించారన్నారు.వీరికి ప్రతిభా ధృవపత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





29న సభ విజయవంతం కోసం కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలం ఏపూరు గ్రామంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా మార్చి 29న జరిగే సభ ఉంటుందని అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు,పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు.ఆదివారం సభ జయప్రదం కోసం కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితమిచ్చారన్నారు.ఉరితాడును ముద్దాడి అమరులయ్యారన్నారు.భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.అమెరికా, రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమ సమాజ కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు పెదమర్తి భరతరవి, సుధగాని రవిగోపాల్,కుంట రవి, కొరివి భరత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయాలను సాధిద్దాం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయాలను సాధించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఆఫీస్‌లో ఆ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన అంతందించాలనే ఆలోచనలతో లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని చీకటి జీవితాల నుండి వారిని రక్షించడానికి ఉద్యమించిన గొప్ప వ్యక్తి ధర్మభిక్షం అన్నారు. ఈనెల 26న ఆయన 13వ వర్ధంతిని సీపీఐ పట్టణ కమిటీ ఆఫీసులో ఘనంగా జరుగుతాయని,ఈ వర్ధంతికి కార్మికులు, కర్షకులు, పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజనులు,అభిమానులు, గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈసమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరేపెల్లి శంకర్,చామల అశోక్‌కుమార్,నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, తోట నర్సయ్య, బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.



షేక్ అలీమోద్దీన్‌కు గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణానికి చెందిన ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్‌అలీముద్దిన్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది.20 సంవత్సరాలుగా చేసిన సమాజసేవకు గాను ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి సోషల్ సర్వీసెస్ యూత్ డెవలప్‌మెంట్, లిటరేచర్ విభాగంలో ఆదివారం హైదారాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో షేక్‌అలీముద్దిన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.సమాజసేవకునిగా,మోటివేషనల్ స్పీకర్‌గా, కవిగా సమాజాభివృద్ధిలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అందించారన్నారు.గౌరవ డాక్టరేట్ పొందిన షేక్ అలీముద్దిన్‌ను ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, బంధుమిత్రులు సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రమేశ్,సుదర్శన్, యాదయ్యగౌడ్, శ్రీధర్‌రెడ్డి,కవితమ్మ, డా ప్రతిమరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల 1997 సంవత్సరంకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం భువనగిరిలోని హెూటల్ వివేరలో ఆదివారం నిర్వహించారు. ఆత్మీయ మిత్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య భౌతిక కాయాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మెన్ జడలు అమరేందర్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా నివాళులు తెలిపారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అబ్బ గాని వెంకట్, ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్ ,తాడూరి బిక్షపతి, తాడం రాజశేఖర్, సుభాష్, గాదే శ్రీనివాస్, నాగరాజు, శివ, కాజం, రహీం, అంజద్, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు
- టెట్ ఫీజు తగ్గించాలంటూ జిల్లావ్యాప్తంగా వ్యతిరేకత

నవతెలంగాణ-భువనగిరి

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం రాత్రి టెట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నోటిఫికేషన్‌లో అర్హతకు సంబంధించిన విధివిధానాలు తెలియజేయడం జరిగిందన్నారు. కానీ పరీక్ష సంబంధించిన ఫీజు అమ్మాంతంగా పెంచడం పట్ల ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ పరీక్షల ఫీజు పెంచకుండా పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది మరిచి ఇప్పుడు 2011 నుండి 2017 వరకు రూ.200 ఉండేది. 2022లో రూ 300గా నిర్ణయం చేయబడినదన్నారు. 2023 సెప్టెంబర్లో నిర్వహించిన పరీక్షకు రూ.400 తీసుకున్నారని తెలిపారు. ఒక పేపర్ రాసిన రెండు పేపర్లు రాసిన రూ.400 కంటే ఎక్కువ మించలేదన్నారు. ఇప్పుడు రూ.1000కు పెంచడం బాధాకరమన్నారు. ఒక పేపర్‌కు వెయ్యి రెండు పేపర్ల రాస్తే 2000 వేలకు చేశారన్నారు. పోటీ పరీక్షల ఫీజు పెంచమని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు నిరుద్యోగుల దగ్గర ఫీజులు వసూలు చేయడం అంటే మోసం చేసినట్టే అని అన్నారు. పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.



ఆలేరు టౌన్..

త్వరలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజులు తగ్గించడంతో పాటూ 33 జిల్లాల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగంజిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. టెట్ కు దరఖాస్తు ఫీజు పెంపుతో పేద మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని అన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రంలోని టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించిన ప్రభుత్వం దీనివలన మిగతా జిల్లాల అభ్యర్థులకు దూర భారంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని లేకపోతే భవిష్యత్తులో బీఈడీ డిఈడి అభ్యర్థుల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆలేరు టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని పీవైఎల్, పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ కుమార్ మాట్లాడుతూ గతంలో టెట్ పరీక్షలకు సంబంధించి పేపర్-1 కి ఫీజు రూ. 200 , పేపర్-2 కి రూ. 200 మొత్తం కలిపి 400 రూపాయలు మాత్రమే ఉండేవని తెలియజేశారు. ఇప్పుడు ఫీజులను భారీగా పెంచారని, ఇది టెట్ అభ్యర్థులకు చాలా బాధాకరమైన విషయమని, రాష్ట్రంలోని అభ్యర్థులకు ఆర్థికంగా భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. పరీక్ష ఫీజులు తగ్గించని యెడల అభ్యర్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు మంగళపల్లి శివ, ఆకుల కృష్ణ, దడిగే కృష్ణ, కొంగరి శివ, దూడల మధు తదితరులుపాల్గొన్నారు.



విప్లవాల విజ్ఞానగని భగత్‌సింగ్

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్థన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

షాహిద్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌లు విప్లవాల విజ్ఞాన గని అని, మానవ వికాసానికి ఎలాంటి ఉపయోగం లేని మతాన్ని తీవ్రంగా ద్వేశించారని, మత ప్రాతిపదికన సాగే నీచ రాజకీయాలను వ్యతిరేకించారని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం రాత్రి ఆలేరు మండలం మందనపల్లిలో భారీ ఎత్తున జరిపారు. భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి తమ్మడి అంజయ్య పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో జనార్ధన్ మాట్లాడుతూ, నాడు భారత దేశం ఒక్క బ్రిటీష్ వాడి దోపిడికి నిలయంగానే ఉంటే, నేడు అమెరికా లాంటి అనేక సామ్రాజ్యవాద దేశాల దోపిడీకి అడ్డాగా మారిందని అన్నారు. బీజేపీ ప్రజల జీవితాలతో ఆడుతున్న వినాశకర విధానాలను అడ్డుకోవాలని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీ జే పీ,దాని మిత్ర పక్ష పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు పద్మ సుదర్శన్, కర్రె స్వామి, మిల్క్ సొసైటీ చైర్మెన్ కడకంచి కృష్ణ, దార యాదగిరి, తమ్మడి రమేష్, కుర్రి మార్కండయ్య, కడకంచి సత్తయ్య, దొప్ప శ్రీశైలం, ఆర్ సీత, తమ్మడి మాదవి, పద్మ శశిరేఖ, తమ్మడి ఉమామహేశ్వరి, సిరిమర్తి శాంతమ్మ,బోయిన లక్ష్మి, కడకంచి బీరయ్య, సుంచు రాములు, కె.రమేష్, కడకంచి అంజయ్య మేస్త్రి శ్రీను, కుర్రి ఉమేష్, గోవిందు పరమేష్, కొమ్మిడి గోపాల్ రెడ్డి, ఆర్ ఉదయ్, కొమ్మిడి బు శ్రీకాంత్ రెడ్డి, కొమ్మిడి నరసింహారెడ్డి, పద్మ సుస్మిత, తమ్మడి సంజన, తమ్మడి పల్లవి తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ క్యాంపును సందర్శించిన క్యాంపు కోఆర్డినేటర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణానికి చెందిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాంను మహాత్మాగాంధీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆదివారం సందర్శించి, విద్యార్థులు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావాన్ని సమాజసేవను విద్యార్థి దశ నుండి అలవాటు చేసుకోవచ్చని, గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామ ప్రజల అవసరాలను అక్షరాస్యత ఆరోగ్యం వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకొని, భవిష్యత్తులో వాటినిశాశ్వతంగా పరిష్కరించడానికిమార్గాలను కనుక్కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏది ఉండదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ ,సింగం అనిల్ కుమార్ , అనురాధ, మహేందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గౌడసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సైదులుగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణానికి చెందిన ముప్పిడి సైదులుగౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షునిగా నియామకం చేస్తూ రాష్ట్ర గౌడసంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 23న హైద్రాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సైదులుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. 30 సంవత్సరాలుగా సైదులుగౌడ్ గౌడ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషిచేశారని తెలిపారు. పది సంవత్సరాలుగా నల్లగొండ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశారని, ప్రస్తుతం యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం సైదులుగౌడ్ సేవలను విస్తృత పర్చాలని, సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియామకం చేసిందన్నారు. సైదులుగౌడ్ మాట్లాడుతూ గౌడ జాతితోపాటు



బడుగు, బలహీన, హరిజన, గిరిజన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నకిరేకంటి కాశయ్యగౌడ్, ఎరుకలి శంకర్‌గౌడ్, రేగట్టి సైదులుగౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, ప్రతాప్ ఉన్నారు.



కుమ్మర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

కుమ్మర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు జీవిలికపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెఎం గార్డెన్ ఫంక్షన్ హాల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్నిరంగాల్లో వెనకపడ్డ కుమ్మర్ల కులాన్ని గుర్తించి, కుమ్మర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను రాజకీయాలకు తమను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో తమ కులానికి గుర్తింపు లేదని, కులవృత్తిని నమ్ముకొంటు జీవనం కొనసాగిస్తున్న కుమ్మర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో కుమ్మర్ల కులసంఘం భవనానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా సుమారు 200 మంది ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవిలికపల్లి శ్రీనివాస్, దేవరుప్పుల ఐలయ్య, మల్లేష్, జాగిల్లాపురం సత్యనారాయణ, నాగాయపల్లి శివరాములు, కొలనుపాక కొండల్, తీగుళ్ల బాలక్రిష్ణ, రేణికుంటా భాస్కర్, ఇంద్రపాల కృష్ణ,రాములు, ఆనంద్, కరుణాకర్, రామచంద్రయ్య, కొలనుపాక బాల్ రాజ్, అరవింద్, సత్యనారాయణ, శ్రీశైలం, ఆగయ్య, రాజయ్య, బాలక్రిష్ణ, దశరథ, రవి, రాములు, నర్సింహులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేల పంటనష్టం ఇవ్వాలి



- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

భూగర్భ జలాలు గణనీయంగా పడిపోవడంతో నీరు లేక ఎండిపోయిన పంట పొలాలను అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం కింద ఎకరాకు రూ.30 వేలు రైతులకు అందించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలను కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో సుదీర్ఘకాలంగా అసంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేన్నం శివకుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తెల్జూరి రాములు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల జంగయ్య గౌడ్, జిల్లా కార్యదర్శులు తాటిపాముల శివకృష్ణ, కొప్పుల యాదిరెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరు వెంకటేశం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజ్ కుమార్, జంగిలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తాటిపాముల లింగస్వామి, గుంటూరు కృష్ణమాచారి, రైతులు ఇప్ప పాండు, బద్దుల కుమార్, రమేష్ సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, బోనగిరి వెంకటేష్, మధ్యపురి ఐలయ్య, బట్టే రమేష్, కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు ఏనూతుల సురేష్, బాత్కనరేష్, బెజ్జంకి శివకుమార్, రావుల నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కినేపల్లి సైదులు, యువ మోర్చా మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం, కోశాధికారులు గంగాదేవి గణేష్, రాపర్తి గణేష్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కొడారి వెంకటేశం, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని టస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలోని చైతన్య గ్రామర్ స్కూల్‌లో శనివారం 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ట్రస్మా పోచంపల్లి మండల అధ్యక్షులు వంగూరి పాండు పాఠశాల ప్రిన్సిపాల్ పంతంగి భాస్కరాచారి మాట్లాడుతూ.. పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి శ్రవణ్ కుమార్ మరియు ఉపాధ్యాయనిలు ప్రియాంక, రుక్మిణి, కళ్యాణి, పద్మ సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని జాల గ్రామానికి చెందిన కేశపురం లత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆదివారం జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా పేదింటికి సాయం అందించిన ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నే మల్లయ్య, మిషన్ భగీరథ మన్నె కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



పీడిత ప్రజల పక్షాన నిలబడడమే నిజమైన నివాళి

- శ్రామిక స్పందన జాతీయ కార్యదర్శి షేక్ షావలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పీడిత ప్రజల పక్షాన నిలిచి పనిచేసినప్పుడే మైసన్నకి నిజమైన నివాళి అని శ్రామిక స్పందన జాతీయ కార్యదర్శి షేక్ షావలి అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం వైఎస్ఎన్ గార్డెన్‌లో రంగన్న అలియాస్ దేవన్న(మొరిగాడి మైసన్న గౌడ్) 12 వర్ధంతి సభ సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి, పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్సీఎస్, ఇఫ్టూ(శ్రాఆమిక స్పందన), ఐపీఓఎల్, ఐపీఓడబ్ల్యూ, ఐఎసీఎఫ్ సంఘాలకు చెందిన నేతలు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకమీదట నవంబర్ మాసంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా మైసన్న గౌడ్ సంస్మరణ జరుగుతుందని ప్రకటించారు. రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మకంటి సిద్దిరాజు, భారత ప్రగతిశీల యువజన సంఘం నాయకులు యాదగిరి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా, ఆలేరు గ్రామంలో నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించిన ఎం.మైసన్న, ఆలేరులోనే విద్యాబ్యాసం చేశారని గుర్తు చేశారు. సభ ప్రారంభంలో సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, మసన్నకు ఘనమైన నివాళులు అర్పించారు. సభలో భారత అరుణోదయ కళాకారులు అలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. సభ అనంతరం ఇకమీదట ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగానే కామ్రేడ్ మైసన్న గౌడ్ వర్ధంతి సభ ఉంటుందని తీర్మానించారు. ఆలేరు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఆకవరం మోహన్రావు మాట్లాడుతూ మైసయ్య గౌడ్ ఇల్లు ఒక ఉద్యమ పాఠశాల అని కొనియాడారు. రానున్న రోజుల్లో సమసమాజ స్థాపన కోసం నేటి యువత ని చైతన్యం చేసే బాధ్యత ప్రతి తల్లిదండ్రి తీసుకోవాలని పేర్కొన్నారు. సిపిఐఎం పార్టీలో చురుకుగా పనిచేస్తున్న క్రమంలో తనతో ఉన్న సత్సంబంధాల గురించి నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మైసన్న కుమారుడు ఎం.మహేష్ గౌడ్, ఎండి సలీం ,వక్తలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇఫ్టూ అధ్యక్షులు శీలం స్వామి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి సిద్ధిరాజు, జిల్లా నాయకులు టి.శ్రీశైలం, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, జిల్లా నాయకులు పద్మ భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి జీవన్ తధితరులు పాల్గొని ప్రసంగించారు.



ఘనంగా మట్టల ఆదివారం పండుగ

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని, 12వ వార్డు, గాంధీనగర్ కాలనీలోని కార్మెల్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బాకీ పరంజ్యోతి మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు మనుషులందరి కొరకు సిలువ మీద ప్రాణాలు పెట్టి తిరిగి లేవడాని కంటే ముందు జయ ఉత్సహంతో ఊరేగింపుగా యెరూషల్నేనకు వెళ్లెను దానిని జ్ఞాపకం చేసుకుంటూ తన సంఘముతో ఖర్జురా మట్టలు పట్టుకొని ఉరిగేగింపుగా మందిరముకు వెళ్ళామని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బాకీ సుశీల,పేతురు పూలమ్మ, నరసింహ వనజ,కిష్టయ్య దీనమ్మ, ముత్తయ్య కృపమ్మ, యాదగిరి రేణుక, సామేలు, చిన్న, రవి, రాములు, కృష్ణ సంపూర్ణ, దేవకమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

గౌడ ఐక్య సాధన సమితి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొటగిరి సత్యం గౌడ్, అధ్యక్షులుగా భీమగొని సంతోష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆరె పాండుగౌడ్, కోశాధికారిగా దూడల సాగర్ గౌడ్ ,మరో తొమ్మిది మందితో కమిటీ వేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ఈ కమిటీ ఆలయ అభివృద్ధి కోసం, ఆలయానికి పోయే దారి మార్గం కోసం, మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన మీడియాకు తెలిపారు. గౌరవ అధ్యక్షులు సత్యం మాట్లాడుతూ రేపు జరగబోయే ఉగాది, ఉగాదితెల్లారి వనభోజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య, మహేష్, నరసింహులు, కాలెందర్, రమేష్, భాస్కర్, రాజు, వీరస్వామి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-వలిగొండ

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన బచ్చు శ్రీనివాస్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రంను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వలిగొండ మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, జిల్లా సెక్రటరీ కొప్పుల యాదిరెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య సీనియర్‌నాయకులందరికీ ధన్యవాదములు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com

బీజేవైఎం అధ్యక్షులుగా శివకుమార్ యాదవ్



నవతెలంగాణ-రాజపేట

భారతీయ యువ మోర్చా రాజాపేట మండల అధ్యక్షులుగా మార్క శివకుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఐరేణి శ్రీధర్, కొల శ్రీను, ఉప్పరి కిరణ్ ప్రధాన కార్యదర్శులుగా కోయ మధు, వట్టే శ్రీకాంత్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, మేకల రమేష్, రాజపేట మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, కరుణాకర్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉమా మహేశ్వర్

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన అప్పం ఉమామహేశ్వర్‌ను నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మధు, బిఆర్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఉమామహేశ్వర్ మలక్పేట జూనియర్ కళాశాల లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన సందర్భంగా తెలిపారు.



హోలీ ఆనందాల కేళి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రంగుల పండుగకు వేళైంది.చిన్నాపెద్దా..ఆడామగ అనే తారతమ్యం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోనున్నది. హోలీ.. హోలీల రంగులహోలీ... చెమ్మకేళిల హోలీ.. అని పాడుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది.ఆదివారం రాత్రి ఉమ్మడి జిల్లాలో కామదహనాలను వాడవాడలా నిర్వహించారు.

హోలీరె రంగ హోలీ చమ్మకేళి హోలీ.. అంటూ రంగుల పండుగను ఆనందోత్సవాల మధ్య చిన్నా పెద్దా తేడాలేకుండా జరుపుకొంటారు.పల్లె, పట్టణం, గల్లీ, వాడాల్లో ఈ రంగుల పండుగను జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ పండుగ కేవలం రంగులకే కాకుండా దావత్‌లకు కూడా పెద్ద పండుగనే. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడుపుతారు. ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజు ఈ పండుగ వస్తుంది.



కామదహనం..

హోలీ పండుగ ముందు రోజు రాత్రి నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లోని రహదారుల వద్ద పిడకలు, కట్టెలు పేర్చి కాముడిని దహనం చేస్తారు. ఆ మరుసటి రోజు హోలీ పండుగ జరుపుకొంటారు. గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మక్కలు, శెనగలు, ఇతర ధాన్యాలు సేకరించి, కొత్త కుండలో వేసి ఉడకబెడుతారు. కామదహనంచుట్టూ వేస్తూ నీటిని పోస్తారు.మరుసటి రోజు కాముని బూడిదను ఇంటికి తీసుకెళ్లారు. ఐదో ఆనవాయితీ. హెూలీ పండుగ రోజు వదినా మరదళ్లు, బావా బామ్మరుదులు వరుసైన వారు రంగులు చల్లుకుంటారు..కామదహనాన్ని పురస్కరించుకుని జాజిరి జాజిరా.. అంటూ, హోలీ పాటలు పాడుతూ గ్రామాల్లో చిన్నారులు కోలలు ఆడుతూ వీధుల్లో తిరుగుతూ చందాలు తీసుకుంటారు. కామదహనం నాడు ఆ కోలలను ఒక్కచోట చేర్చి, మన్మథున్ని ప్రతిమను తయారు చేసి కామదహనం చేస్తారు. మరుసటి రోజు హోలీలె రంగ హోలీ అంటూ మహిళలు చప్పట్లు కొడుతూ ఇండ్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు వెళ్లి చందాలు తీసుకుంటారు.

సహజ రంగులు ఆరోగ్యకరం....

సహజసిద్ధమైన వాటికి బదులుగా కెమికల్స్‌తో కూడిన రంగులతో పండుగ జరుపుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కెమికల్స్ కలిసిన రంగుల వాడకంతో చర్మం ఎర్రబడడం, దద్దుర్లు రావడం, తిమ్మిర్లతో పాటు కండ్లలో పడితే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే జాగ్రత్తలు పాటించి హెూలీ పండుగను జరుపుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.గతంలో మోదుగ, బంతి, కుసుమ పూల నుంచి పసుపు రంగు, గోరింటాకు నుంచి ఆకుపచ్చ రంగు, ఎర్రచందనం, జాప్రా మొక్కల నుంచి ఎరుపు రంగు, వాయిల్ ఆకుల నుంచి నలుపు రంగును తయారు చేసేవారు. వీటి ఆకులు, పూలరెక్కలు, విత్తనాలను వేడి నీటిలో బాగా ఉడక బెట్టడంతో తయారయ్యే రంగులు ఆరోగ్యానికి మంచివి. నిమ్మ పసుపు, కుంకుమను వాడడంతో తయారయ్యే ఈ రంగులు వసంత రుతువు ప్రారంభంతో వాతావరణంలో కలిగే మార్పులను తట్టుకోగలిగే శక్తిని శరీరానికి అందిస్తాయని వైద్యులు సూచిస్తున్నారు.

రసాయన రంగులతో జాగ్రత్త

డాక్టర్ అనిత రాణి (చర్మవ్యాధి నిపుణులు)



హోలీకి వినియోగించే రసాయన రంగులతో చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. గ్రీసు, ఆయిల్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదు.ఇలాంటి రంగులతో దురద, దద్దుర్లు ఇతరత్రా చర్మవ్యాధులు వస్తాయి. రంగులు కళ్లల్లో పడితే నలవడం. రుద్దడం చేయకూడదు.చల్లని నీటితో శుభ్రం చేసి, అవసరమైతే నేత్ర వైద్యుడిని సంప్రదించాలి.ప్రకృతిసిద్ధంగా లభించే రంగులు వాడడంతోనే ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

సంతోషాల పండుగ

పంపాటి నాగరాజు(అలకాపురి కాలనీ) నల్లగొండ



హోలీ అంటే సంతోషాలు తీసుకొచ్చే పండుగ.ప్రతి ఏడాది పండుగకు రెండు రోజుల ముందే మా దోస్తులతో కలిసి మోదుగ పూలు తీసుకొచ్చి ఎండ బెట్టి వాటిని, నీటిలో నానబెడితే వచ్చే రంగు చల్లుకుంటాం.లేదంటే మామూలుగా దొరికే సహజ సిద్ధమైన రంగులను వాడుకుంటాం.అందరం కలిసి ఒకరిపై ఒకరం రంగులు పోసుకుంటూ ఆనందంగా గడుపుతాం.

క్షయ వ్యాధిగ్రస్తులు భయం వీడాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

క్షయ వ్యాధిగ్రస్తులు భయం వీడి ముందుకు వచ్చి చికిత్స తీసుకుంటే వ్యాధినీ పూర్తిగా నివారించవచ్చని వెన్నెల ఆసుపత్రి డాక్టర్ మామిడి నరేష్, ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర అన్నారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లాకేంద్రంలోని వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం సదుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై 2కే మర్తన్ రన్‌ను ప్రారంభించి మాట్లాడారు.క్షయ వ్యాధి పూర్తి నివారణ లక్ష్యంగా ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. క్షయ వ్యాధిపై భయం వీడి పరీక్షలకు ముందుకు రావాలని క్షయ వ్యాధికి మందులు వచ్చాయని భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఆరు నెలల కోర్సు తప్పకుండా వాడితో వ్యాధి నివారణ అవకాశం ఉందన్నారు.క్షయ వ్యాధిగ్రస్తులు భయపడి చికిత్స తీసుకోకుంటే తమ వల్ల మరో 15 మంది వ్యాధికి గురయ్యే అవకాశం ఉందన్నారు.వ్యాధి నివారణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని క్షయా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు పోషకాహారానికి 500 రూపాయలు బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తుందన్నారు.ప్రతిరోజు 20వేల మంది వ్యాధికి గురవుతుండగా ప్రతి నిమిషానికి ముగ్గురు చొప్పున మరణిస్తున్నారని తెలిపారు. రోగులు చికిత్సకు భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకొని వ్యాధిని నివారించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథానో బహుమతి అక్షర స్కూల్, ద్వితీయ బహుమతి ఎంఎమ్ స్కూల్, తృతీయ బహుమతి మాంటిస్సోరి స్కూల్ గెలుపొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెన్నెల ఆస్పత్రి డైరెక్టర్ దయాకర్, సిబ్బంది నాగరాజు, రవి, శివ, నజీర్, శ్రీకాంత్, చైతన్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో భాగంగా కాల్వ పూడికతీత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా శ్రీరామ్‌సాగర్ కాలువలలో పూడిక తీత పనులను మండలంలోని దూపహాడ్, న్యూ బంజారాహిల్స్‌లో శనివారం పేరుకుపోయిన చెత్తను, పూడికను తీశారు.ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ అనూష మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధికల్పించి ఆర్థికంగా ఎదిగేలా చేసేందుకు మండలంలో 29 పంచాయతీలలో ఉపాధిహామీ పనులు జరుగుతున్నాయన్నారు.రైతుల పంట పొలాలకు శ్రీరాంసాగర్ కాల్వ ద్వారా నీరు వెళ్ళుటకు కాలువలు పూడికతీత పనులు చేపడుతున్నామని పూడిక తీయడం వలన పంట పొలాలు వర్షాకాలంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి నీళ్లు వచ్చినచో రైతుల పొలాలకు నేరుగా వెళ్తాయన్నారు.ఉపాధి హామీ కూలీలు ఉపాధిహామీచట్టంలో పనులకు వెళ్తున్న కూలీల వివరాలను పని ప్రదేశంలోని సంబంధిత క్షేత్ర సహాయకులు చరవాణిలో రోజువారిగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పావని, ఉపాధికూలీలు పాల్గొన్నారు.





దూపహాడ్‌లో ఘనంగా మట్టల ఆదివారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలోని గ్రేస్ డైమండ్ ఎవాంజెలికల్ చర్చిలో మట్టల ఆదివారం ఆరాధనను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు పాస్టర్ రెవరెండ్ డి జాన్‌ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం హోసన్నా జయం, యూదుల రాజుకు జయం అంటూ వీధుల వెంట మట్టలతో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా, ఆశీర్వాదం, ప్రభుదాస్, ప్రకాష్ పాల్, విజయ్, బాలస్వామి, ఎజ్రా, మధు, పద్మరాగం, నిరీక్షణ, సుభాషిని, కరుణ, నీష్మ ఉదయశ్రీ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని బోడంగిపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వసమ్మేళనం నిర్వహించారు.అప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు స్మరించుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఉపాధ్యాయులను జ్ఞాపకాలు అందించి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం విందు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.సత్తిరెడ్డి, నలపరాజువెంకన్న, యాదగిరి, ధనయ్య, ఇమామ్, చాంద్‌పాషా, వెంకట్రాములు, విద్యార్థులు శ్రీకాంత్, రాంబాబు, మహేష్, క్రాంతి, మహేష్, రాంబాబు, పృథ్వి, శోభారాణి, సరిత, స్వర్ణ, లావణ్య స్వప్న, రాధ, రాజేశ్వరి స్వరూప తదితరులు పాల్గొన్నారు.



మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నకిరేకల్ పట్టణంలో అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. దుప్పరపల్లి వెంకన్న, దిండుగాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బైరు వెంకన్నగౌడ్, నందకిషోర్, యాసారపు లక్ష్మీ వెంకన్న, అబ్బగోని రమేష్, కొండ రమేష్, కొండ సతీష్, అఖిల్, రాము, నిమ్మల సురేష్, రమేష్ , క్రాంతి,అశోక్, నాగరాజు, నవీన్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

'సహజరంగులతో హోలీ జరుపుకోవాలి'

నవతెలంగాణ-రాజపేట



స్నేహ భావంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సహజరంగులతో హోలీ పండుగ జరుపుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన హెూలీ పర్వదినం గురించి మాట్లాడారు. అందరూ కలిసిమెలిసి సోదర, సమానత్వ భావంతో మెలగడానికి ఈ పండుగ దోహదపడుతుందని తెలియజేశారు. రసాయన రంగుల వాడకం వలన చర్మవ్యాధులు పెరగడంతో పాటు కళ్ళు కూడా పోయే ప్రమాదం ఉంటుందని అందువలన చాలామంది కృత్రిమ రసాయన రంగుల వాడకాన్ని తగ్గిస్తూ సహజరంగులనే వాడాలని, కోడిగుడ్ల ను అనవసరంగా వృథా చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రికెట్‌పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో రెండు రోజులుగా ఎనిమిదవ తెలంగాణ సాఫ్ట్ బాల్, రాష్ట్ర స్థాయి ఫాస్ట్ బాల్ క్రికెట్ పోటీలు, సిఎస్ఐ హై స్కూల్ గ్రౌండ్ లో పోటీలు నిర్వహిస్తున్నారు. 20 జిల్లాల నుండి 400 మంది సబ్ జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. క్రికెట్ క్రీడల రాష్ట్ర అధ్యక్షులు సురేష్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ధనుంజయ్ హాజరై క్రీడాకారులనుదేశించి మాట్లాడారు. పోటీలకు ఒలంపిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం నుండి పూల నాగయ్య పరిశీలకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, శోభన్ బాబు, అభిషేక్, రేణుక, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేశం, మాదాసు జోసఫ్, మధుసూదన్, నరేష్ నాయక్, ఉభయ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు నాతి మల్లేశం, మల్లేష్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

నమ్మగు తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

సోమవారం | మార్చి 25 . 2024 | www.navatelangana.com

మృతుల కుటుంబాలను పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని యల్లప్పకుంట తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతూ బలరాం తాత, అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ షాబుద్దీన్ ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను కాంగ్రెస్ జిల్లా నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశం ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-మఠంపల్లి

ఈనెల28న మట్టపల్లి వద్ద జరగనున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులసమావేశ ఏర్పాట్లను ఆదివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరాసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే సమావేశ స్థలం,సభ ఏర్పాట్లు పరిశీలించామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యామంజునాయక్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాముద్దీన్,బషీర్, రామిశెట్టి అప్పారావు, నవీన్‌నాయక్, భీముడునాయక్, షేక్‌కరీం, బొప్పి మహాలక్ష్మి, బానోత్ తులసిరాం, మూడ్ నాగేశ్వరావు, మాలోత్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.



వివాహేతర సంబంధంతో భర్త ప్రాణాలు తీసిన భార్య

- కేసును చేధించిన పోలీసులు
- భార్యతో పాటు నలుగురు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఇటీవల తిప్పర్తిలో జరిగిన హత్యను పోలీసులు చేధించారు.వివాహేతర సంబంధంతో భార్యే భర్త ప్రాణాలు తీసినట్టు తేలింది.ఇందుకు సంబంధించిన వివరాలను నల్లగొండ డీఎస్పీ జిల్లాకేంద్రంలోని పోలీస్‌కార్యాలయంలో వెల్లడించారు. 2015 సంవత్సరంలో వనం ఈశ్వర్ తండ్రి నర్సింహకు టేకుమట్ల గ్రామం సూర్యాపేట మండలానికి చెందిన దాసరి ఎల్లయ్య కూతురు నవ్యతో వివాహమైంది. వారికి ఒక పాప, బాబు ఉన్నారు.గతంలో భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. ఇట్టి విషయంలో పెద్దమనుషులు పంచాయితీ కూడా చేశారు.ఆ తర్వాత కొన్ని రోజులు మంచిగానే ఉన్నారు.ఇదే క్రమంలో తన ఇంటి పక్కన వైన్స్‌షాపులో పని చేస్తున్న కానుగు సతీష్‌తో నవ్యకు పరిచయం ఏర్పడి,అది కాస్తా లైంగిక సంబంధానికి దారి తీసింది.విషయం కొద్ది రోజుల తర్వాత భర్త ఈశ్వర్‌కు తెలిసింది.ఈ క్రమంలో వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి.దీంతో నవ్య ఎలాగైన చంపుదామని సతీష్‌తో చెప్పింది.ఇదే క్రమంలో కానుగు సతీష్‌కు దూరపు బంధువైన నక్క వీరస్వామి, అశోక్ లకు నవ్యతో ఉన్న సంబంధం గురించి చెప్పి సహాయం చేయాలని అడిగాడు.అందుకు వీరస్వామి ఒప్పుకోవడంతో పాటు తనకు తెలిసిన వారితో కలిసి ఈశ్వర్‌ను హత్య చేసేందుకు రూ.2లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ విషయం కానుగు సతీష్, నవ్యతో చర్చించగా తన భర్తను హత్య చేయడానికి ఖర్చుల గురించి నవ్య తన రెండు తులాల బంగారపు తాడును సతీష్‌కు ఇచ్చింది. దీంతో నక్క వీరస్వామి, ఈశ్వర్‌ను హత్య చేసేందుకు ధనావత్ హనుమానాయక్, ధనావత్ సాయిలతో కలిసి పథకం వేశారు.ఈశ్వర్‌ను చంపేందుకు రూ.40వేలకు ఒప్పందం చేసుకున్నాడు. వారి పథకంలో బాగంగా ఈనెల 16న నక్క వీరస్వామి బసెక్కి కట్టంగూర్ వచ్చి కలిమెర రోడ్డు సెంటర్‌లో సతీష్‌ను కలిసి, ఈశ్వర్ గురించి వేచి ఇస్తున్నాడు. ఇంతలో ఈశ్వర్ తన భార్యా పిల్లలతో కలిసి తన బండిపై టేకుమట్లకు వెళ్తుండగా నక్క వీరస్వామి కానుగు సతీష్ వారి బండి వెనకాల వెళ్లారు. ఇదే సమయంలో నకిరేకల్ తర్వాత ఈశ్వర్ బండి ఆగిపోవడంతో నవ్యను తన పిల్లలతో ఆటోలో పంపించాడు. నక్క వీరస్వామి ఈశ్వర్ దగ్గరకు వెళ్ళి, అతని బండి బాగు చేయుటకు సహాయపడి పరిచయం పెంచుకుని ఈశ్వర్‌ను నకిరేకల్‌లో వైన్స్‌లో బీర్ తాపించి మాయమాటలు స్నేహం చేసుకొని ఈశ్వర్ ఫోన్‌నెంబర్ తీసుకున్నాడు. నక్క వీరస్వామిఒక కారులో ఈశ్వర్‌ను ఎక్కడికైనా తీసుకెళ్లి గొంతు పిసికి లేదా తాడుతో మెడ చుట్టూ చుట్టి ఊపిరాడకుండా చేసి చంపి ఎక్కడైనా బావిలో పడేయాలనుకున్నాడు.ఈ నెల 17న నక్క వీరస్వామి సూర్యాపేటకు వెళ్లి కారును కిరాయికి తీసుని కట్టంగూర్ వచ్చి ఈశ్వర్ కు ఫోన్ చేసి కారులో ఎక్కించుకొని నకిరేకల్ మీదుగా నల్గొండకు తీసుకెళ్లారు. నక్క వీరస్వామి స్నేహితులు ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి ముందుగానే నల్లగొండకు చేరుకున్నారు.వారిని నల్లగొండ బస్టాండ్ వద్ద కారులో ఎక్కించుకొని కట్టంగూర్ రోడ్ మార్గమధ్యలో దండంపల్లి శివారుకు రాగానే ముందు కూర్చున్న ఈశ్వర్‌ను వెనక సీట్‌లో కూర్చున్న హనుమా నాయక్, ధనావత్ సాయి ముందుగానే తమతో పాటు తెచ్చుకున్న పూరికోస తాడు మెడకు గట్టిగా బిగించి హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా ఈ శవాన్ని అనిశెట్టి దుప్పలపల్లి దగ్గర ఉన్న బావిలోకి పడేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును చేధించారు.నవ్యతోప ఆటు నలుగుర్ని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.వారి నుండి రెండు తులాల బంగారం గొలుసు, రెండుబైక్‌లు, రూ.20వేల నగదు, ఐదుసెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కేసును చేధించిన సీఐ శ్రీనివాస్‌రెడ్డిని, తిప్పర్తి ఎస్సై రాజును, సిబ్బంది ముజీబ్, రాజీవ్, సురేష్,ఖలీలను డీఎస్పీ అభినందించారు.



వైభవంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి నవ కలశ స్నాపనం, పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవచనం జరిపి 9 కళాశాలలో పంచామృతాలు, పవిత్ర నదీ జలాలు, సుగంధ ద్రవ్యాలు నింపి స్వామివారి ఉత్సవ మూర్తులకు ,మూల మూర్తులకు అభిషేకము జరిపారు.వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అభిషేకం తరువాత స్వామివారికి దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు జ్యోతి దంపతులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. నేడు హెూలీ పౌర్ణమి రాత్రి స్వామి వారి తిరు కల్యాణ మహెూత్సవం జరగనున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వెంకటేశ్వరరావు సంధ్య, నందుల నృసింహశాస్త్రి, హనుమంతరావు, కమిటీ, శ్రీధర్, లక్ష్మీ నరసింహారావు, సభ్యులు ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



రూ.50 వేలు దాటితే ఆధారాలు పక్కా..!

- ఎస్ఐ పెరిక రవీందర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు.జిల్లాలోని నాలుగు శాసనసభ నియోజకవర్గాల్లో పోలీస్ ఫ్లయింగ్ స్క్వార్డులు, సర్వే లైన్ బృందాలు నిత్యం సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహిస్తూ తున్న ఎస్సై పరిక రవీందర్ మాట్లాడుతూ రూ. 50 వేలకు మించి నగదు, బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్తే తగిన ఆధారాలు పక్కా చూపించాల్సిందేనని, ఆధారాలు లేకుంటే వెంటనే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఆ విధంగా స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు, వస్తువులకును కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు తీసుకొచ్చి కమిటీ చూపితే అధికారులు పరిశీలించి తిరిగి సొత్తును అందిస్తారని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీలతో పాటు అంతర్రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేస్తున్నారని జిల్లా ప్రజలు లోక్‌సభ ఎన్నికల నియమావలిని అనుసరించి పెద్ద మొత్తంలో నగదు విలువైన వస్తువులు తరలిస్తే తప్పక తగిన ఆధారాలు వెంట తీసుకెళ్లాలని తెలిపారు.పల్లెల్లో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్టు షాపులలో మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మ హత్య

- గుర్తు తెలియని దుండగులు చంపి బావిలో పడేశారు
- త్వరలోనే నేరస్తులను పట్టుకుంటాం
- డీఎస్పీ శివరాంరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఔరావాని గ్రామంలో ఈనెల 21వ తేదీన మిస్సయిన ముప్పిడి పిచ్చమ్మ (68) మహిళ ఆదివారం అదే గ్రామంలోని వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. గ్రామస్తుల సమాచారం మేరకు స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మూడు రోజుల కింద కనబడుటలేదని ఆమె బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని దుండగులు ఆమెను హత్య చేసి బావిలో పడేసినట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంఘటనా స్థలానికి నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఔరవాణి గ్రామా ములోని వ్యవసాయ పొలాల్లో ఉన్న బావిలో ఒక మహిళా శవం ఉన్నట్లుగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆ శవాన్ని వెలికి తీసి చూడగా ఆ మృతదేహం 21వ తేదీన తప్పిపోయిన ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మగా గుర్తించామన్నారు.మృతదేహంపై కొన్ని చిన్న చిన్న గాయాలు ఉన్నాయని, దీంతో ఇది కచ్చితంగా హత్యకు గురై ఉంటుందని తేల్చారు. హత్య గల కారణాలు తెలియ రాలేదన్నారు.నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హత్య మిస్టరీని చేదిస్తామని ఆయన పేర్కొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి సంబంధించిన కొందరు అనుమానితులను గుర్తించామని,త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.







వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో పాల్గొన మాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం కల్యాణం నిర్వహించారు నిర్వహించారు ఆరాధన వాసుదేవ పుణ్యహవచనం శాస్త్రోక్తంగా జరిపారు. వైకాసన ఆగమ శాస్త్ర నిర్వాహకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి నరగిరి నాథుని రాఘవాచార్యులు రాజ్యలక్ష్మి దంపతులు మరియు కుటుంబ సభ్యులు కల్యాణాన్ని స్వయంగా ఈవో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డి దేవాలయ అర్చకులు నరసింహచార్యులు రంగభట్టాచార్యులు, భాస్కరాచార్యులు మురళి కృష్ణమాచార్యులు దామోదరాచార్యులు రామకృష్ణమాచార్యులు జగన్నాథచార్యులు కోట సూర్య ప్రకాష్ ముత్తినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, మిర్యాలగూడ

EP.No.12 OF 2014

మధ్యన:

జడ విజయలక్ష్మి భర్త: వెంకట కోటయ్య, వయస్సు:54 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసము:ఇం.నెం.4-54-7/1, ఖమ్మం ఎక్స్‌రోడ్ కోదాడ పట్టణము,సూర్యాపేట జిల్లా. ....డిక్రీ హోల్డర్

మరియు

దొప్పలపూడి నాగేశ్వరరావు తండ్రి: వెంకటేశ్వర్లు, వయస్సు:58 సంవత్సరములు, వృత్తి: బ్యాంక్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.7-1697, కార్ డెకర్స్ ఎదురుగా, సీతారాంపురం, మిర్యాలగూడ పట్టణము, నల్లగొండ జిల్లా,మరణించినందున వారసులు LRs దొప్పలపూడి కృష్ణమూర్తి వగైరాలు. ....జడ్జిమెంట్ డేబిటర్స్

టూ,

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియపరచునది ఏమనగా సదరు పైన తెలిపిన ఇ.పి. యందలి డి.హెచ్.ఆర్. అయిన జడ విజయలక్ష్మి గారు సదరు జడ్జిమెంట్ డేబిటర్ అయిన శ్రీ దొప్పలపూడి నాగేశ్వరరావు తండ్రి: వెంకటేశ్వర్లు గార్ల నుండి రావాల్సిన బాకీ బాపతు రూ. 1,39,778-00 (ఒక లక్ష ముప్పై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) (ఇ.పి. వేసిన తేది నుండి వడ్డీ మరియు కోర్టు ఖర్చులు కలిపి లెక్కించవలయును) రూపాయలు రాబట్టుటకై పైన తెలిపిన జడ్జిమెంట్ డేబిటర్ అయిన దొప్పలపూడి నాగేశ్వరరావు గారికి సంబంధించిన ఈ దిగువ తెలిపిన గృహమును తేది: 28.03.2024 ఉదయము 11-00 గంటలకు లగాయతు సదరు పైన తెలిపిన కోర్టు వారి సమక్షములో వేలము వేయబడును.కావాల్సిన వారు వేలంలో పాల్గొని వేలం పాట పాడుకొన వచ్చును మిగతా వివరములకు పై కోర్టు వారి నాజరు వద్ద పొందగలరు.

వేలం వేయు షెడ్యూల్ ఆస్తి వివరములు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటి ,రామ్‌నగర్ బంధం పరిధిలో రెసిడెన్షియల్ ఏరియా ఇంటి నెంబర్లు:6-153/1 మరియు 6-153/2 గల గృహమునకు ఈ క్రింద హద్దులు కలవు.

ఉత్తరం: పి.రంగారావు గారి ఇంటి స్థలం
దక్షణం: 24 ఫీట్ల వెడల్పు రోడ్
తూర్పు: పి.సైదులు గారి ఇంటి స్థలం.
పడమర: 24 ఫీట్ల వెడల్పు రోడ్

1) DHR విలువ రూ.6,00,000-00
2) JDR విలువ తెలుపలేదు
3) EC దాఖలు లేవు

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గౌరు వెంకటేశ్వర్లు
కె.రామకృష్ణ
అడ్వకేట్స్,ఇం.నెం.26-85, మెయిన్‌బజార్, మిర్యాలగూడ.
సెల్:9440421303.

తేది:25.03.2024.

ఎమ్మెల్యే చొరవతో పనులు వేగవంతం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేశ్

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కాల్వపల్లి పొట్టిమర్రి వాగుపై రూ.4 కోట్ల 80 లక్షల వ్యయంతో హైలెవెల్ బ్రిడ్జి పనులను ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో వేగంగా సాగుతున్నాయని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. ఆదివారం బ్రిడ్జి పనులను పరిశీలించి మాట్లాడారు. పరిశీలించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు బోంతు సుధాకర్, మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, కళ్లెం పాండు కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, గౌర బక్కయ్య, ఇంజ శ్రీ రాములు, చేర్యాల నాగయ్య, కళ్లెం గణేష్, కళ్ళేం యాదగిరి, బింగి రమేష్, చేర్యాల లక్ష్మయ్య ,ఇంజ దాస్, పెంట దామోదర్,పెంట సిద్దులు, ఇంజ ఎల్లయ్య, ఇంజ మహేష్, బళ్ల శ్రీకాంత్, కలకుంట్ల సంపత్, ఎంపిటిసి బోద్దుల మౌనిక నాగేష్, బాలరాజు గౌడ్, గుంటి శ్రీనివాస్, మరియు కాల్వపల్లి గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించిన వారిలో ఉన్నారు.





మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం గిరిజన సంఘం నేత సంత్ సేవాలాల్ సంఘం సభ్యుడు రమేష్ మహారాజు కలిసి సన్మానించారు.మఠంపల్లి మండలంలోని రైల్వే స్టేషన్‌కు సంతోసేవాలాల్ నామకరణం చేశాడని, గిరిజనుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు ,ప్రస్తుతం బీజేపీ నుండినల్లగొండ ఎంపీగా పోటీ చేస్తున్న శానంపూడి సైదిరెడ్డి గిరిజనులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు.నల్లగొండ,మిర్యాలగూడ ,నాగార్జునసాగర్, దేవరకొండ,హుజూర్‌నగర్, కోదాడ,సూర్యాపేట పరిధిలోని గిరిజన నాయకులు ఓటర్లు సైదిరెడ్డికి ఓట్లేసి గెలిపించాలని కోరారు.

గవ్వల సిద్దేశ్వర్‌కు సత్కారం

నవతెలంగాణ-రాజపేట

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నాల్గవసారి ఎంపికైన గవ్వల సిద్దేశ్వర్‌ను జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు ఉప్పల రమేష్, పెంట రమేష్ ఆదివారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బీర్రు శ్రీనివాసులు ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష

నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా వర్ధిల్లుతున్నాయని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు.ఆదివారం బూర నర్సయ్యగౌడ్ తన విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాన్ని అయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతా లకు ఎంతో న్యాయం జరిగిందన్నారు. రేపటి ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామ చంద్రయ్య, మండల అధ్యక్షులు జమ్ము రమేష్, నాయకులు ఎస్‌కె సయ్యద్, చాడ శ్యాసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

